# అన్నతమ్ముళ్ళు,అల్లుడు, అదానీ కోసమే అరాచకం

- కోట్లాది రూపాయల విలువైన భూమిని తన వాళ్లకు దోచిపెడుతున్నారు
- బీఆర్ఎస్‌నేత కె.తారకరామారావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి–** అనుముల అన్నదమ్ముల కోసం, అదానీ కోసం, అల్లుడి కోసమే కొడంగల్ నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించేలా రేవంత్ రెడ్డి అరాచకాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు ఆరోపించారు. తన మనుషులకు వేల కోట్ల రూపాయల విలువైన భూములను దోచిపెట్టడానికే లగచర్ల రైతులపై అక్రమకేసులు బనాయించారని విమర్శించారు. ఇవాళ కొడంగల్ లో జరిగిన రైతు మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్, అల్లుడికి కట్నం కింద ఇవ్వడానికే లగచర్ల భూములకు రేవంత్ సూటీ పెట్టిండన్నారు. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టుగా హామీలను అమలుచేస్తున్నానని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పట్నం నరేందర్ రెడ్డిపై పోటీ చేస్తే కొడంగల్ ప్రజలే తీర్పు చెపుతారన్నారు. 50 వేల మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు.

**కేటీఆర్ కామెంట్స్**

కౌరవరాజు దుర్యోధనుడు లాగా సంవత్సర కాలంగా అరాచకాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎదురొడ్డి కొడంగల్ ఆడబిడ్డలు అన్నదమ్ములు పోరాడుతున్నారు. సంవత్సర కాలంగా లగచర్ల ,కొడంగల్ లో కురుక్షేత్ర యుద్ధం నడుస్తుంది. 14 నెల పదవీకాలంలో రైతులు ,మహిళలు, వృద్ధులు, యువత కోసం రేవంత్ రెడ్డి ఒక పని కూడా చేయలేదు. అనుముల అన్నదమ్ముల కోసం,అల్లుడి కోసం, ఆదానికోసం, బామ్మర్దుల కోసం ,ఆయన కుటుంబ సభ్యులకు వందల వేల కోట్లు దోచిపెట్టడానికి కొడంగల్ భూములు ధారా దత్తం చేయడానికి రేవంత్ రెడ్డి బ్రహ్మాండంగా పనిచేస్తున్నాడు. కొడంగల్ నియోజకవర్గం లో తొండలు కూడా గుడ్లు పెట్టవని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పిండు. కానీ ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలతో కొడంగల్ నియోజకవర్గం కళకళాలాడుతుంది. అల్లునికి కట్నం కింద లగచర్ల భూములు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి సూటి పెట్టిండు. లంబాడి ఆడబిడ్డలు గడప దాటి బయటకు రారు అలాంటి వాళ్లను ఢిల్లీ వెళ్లి న్యాయం కోసం అడిగేలా రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరించాడు. అదాని కంపెనీకి, అల్లుడి ఫార్మ కంపెనీకి భూములు గుంజుకోవడానికి రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. ఎకరం 60 – 70 లక్షలు విలువ చేసే భూములకు 10 లక్షలు పరిహారం ఇవ్వడం ఏంటని అడిగినందుకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు బనాయించారు. కాంగ్రెస్, బిజెపి నాయకులను వదిలేసి కేవలం బీఆర్ఎస్ నేతలపైనే అక్రమంగా రేవంత్ ప్రభుత్వం కేసులు పెట్టింది. కొడంగల్ రైతుల కోసం పట్నం నరేందర్ రెడ్డి జైలుకు పోయిండు. అర్ధరాత్రి పోలీసులను ఊరు మీదికి పంపి లంబాడి ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి అవమానించాడు. లగచర్ల జ్యోతి శివంగిలాగా ఢిల్లీలో లడాయి చేసింది. బంజారా ఆడబిడ్డల పోరాటంతోనే లగచర్ల రైతులకు న్యాయం జరిగింది. తన బిడ్డకు పేరు పెట్టమని జ్యోతి అడగడంతో.. భూ పోరాటంలో పుట్టింది కాబట్టి ఆమెకు భూమి పేరు పెట్టాను. కొడంగల్ రైతుల భూ పోరాటానికి బిఆర్ఎస్ అండగా నిలబడింది.వచ్చే ఎన్నికల్లో కొడంగల్ ఆడబిడ్డలు రేవంత్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడిస్తారు. ఎప్పుడు ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని కొడంగల్ తో పాటు తెలంగాణ మొత్తం ఎదురుచూస్తుంది. అన్ని హామీలు అమలు చేస్తున్నా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డికి దమ్ముంటే కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. పట్టం నరేందర్ రెడ్డి ప్రచారం కూడా చేయడు ఇంట్లోనే ఉంటాడు. అయినా సరే ఆయనకు 50 వేల మెజారిటీకి ఒక్క ఓటు తక్కువ వచ్చిన నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా అడ్డి మారి గుడ్డి దెబ్బలాగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. రేషం లేని బతుకు రేవంత్ రెడ్డిది. లంకె బిందెలు ఉన్నాయి అనుకుని అడ్డమైన హామీలు ఇచ్చానని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. రైతు రుణమాఫీ కి ఇచ్చే నిధుల విషయంలోనూ రేవంత్ ప్రభుత్వం గోల్మాల్ చేసింది. మొత్తం రుణమాఫీకి 49,500 కోట్ల రూపాయలు అవసరమైతే కేవలం 11 వేల కోట్లు మాత్రమే ఇచ్చి ప్రభుత్వం గప్పాలు కొట్టుకుంటుంది. చారాన మందం కూడా రుణమాఫీ కాలేదు. తులం బంగారం ఇయ్యలేదు. స్కూటీ లేదు రుణమాఫీ చెయ్యలేదు. కెసిఆర్ 12సార్లు రైతుబంధు ఇచ్చిండు. 73000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో కెసిఆర్ వేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా రైతుబంధు కోసం 7600 కోట్ల రూపాయలను జమచేసి కెసిఆర్ పెట్టారు. రైతుబంధును వేయనీయద్దని ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేయడంతో బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ చెప్పిండని రైతుబంధు వేయకుండా ఆపిండు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయించు కోవడానికి నాలుగు నెలలు ఆపి రైతుబంధు పేరిట నోట్లు రైతుల ఖాతాల్లో రేవంత్ రెడ్డి వేసిండు. తెలంగాణ రైతులకు ఎకరానికి 17,500 రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయాయి అంటే రేవంత్ రెడ్డి రైతుబంధు వెయ్యడు. రైతు భరోసా కింద 15000 ఇస్తానని 12000 ఇస్తున్న రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. పట్నం నరేందర్ రెడ్డి రైతుల కోసం,బంజారా అన్నదమ్ముల కోసం జైలుకు పోతే రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలను కొంటూ 50 లక్షల రూపాయలతో అడ్డంగా దొరికిండు. నేను చెప్పే మాటలు నిజం కాదు అని నిరూపించాలనుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రేవంత్ రెడ్డి మళ్ళీ ఎన్నికలకు పోవాలి. రేవంత్ రెడ్డి పై పట్నం నరేందర్ రెడ్డి పోటీ చేస్తారు. ఎవరు గెలుస్తారో కొడంగల్ ప్రజలే నిర్ణయిస్తారు. నాయి బ్రాహ్మణులు, రజకులకు కేసీఆర్ గారు 200 యూనిట్ల కరెంటును ఉచితంగా ఇచ్చారు.. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి వాళ్లను డబ్బులు కట్టమని వేధిస్తున్నాడు. వాళ్లంతా కేసిఆర్ ని కలిసి మొరపెట్టుకుంటున్నారు. రుణమాఫీ 100కు 100% జరిగిందని ఏ ఊర్లోనైనా రైతులు చెప్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని నేను రేవంత్ రెడ్డికి చాలెంజ్ చేశాను. కల్వకుర్తి పక్కన వెల్దండలో తన కున్న సొంత భూముల్లో రేవంత్ రెడ్డి ఫార్మ కంపెనీలు పెట్టాలి. ప్రభుత్వం ఇచ్చే 20 లక్షలకు టిఆర్ఎస్ పార్టీ తరఫున ఇంకో ఐదు లక్షలు కలిపి ఇస్తాము వాటిని తీసుకొని రేవంత్ రెడ్డి తన సొంత భూముల్లో ఫార్మ కంపెనీని పెట్టాలి.అదాని కోసం, అనుముల అన్నదమ్ముల కోసం కొడంగల్ ను ఇష్టం వచ్చినట్టు వాడుకుంటానంటే ఒప్పుకునేది లేదు. నీ అయ్యా మీ తాత జాగిరి కాదు. కెసిఆర్ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగితే గద్దల్లా వాలి పోరాడుతాం. దామరగిద్ద తండా రైతుల కోసం కూడా పోరాడుతాం. 4350 కోట్ల రూపాయలతో కొడంగల్ కు నీళ్లు తెస్తానని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు కానీ కాంట్రాక్టర్లకు ఆయన మనుషులకు కమిషన్ ఇవ్వడానికి తప్ప కొడంగల్ ప్రజల కోసం అయితే కాదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో 1,53,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చే సౌలత్ ని కేసీఆర్ గారు చేశారు 90% పనులు పూర్తయ్యాయి 10% పనులు పూర్తయితే ప్రజలకు నీళ్లు వస్తాయి



నవభూమి
హైదరాబాద్
11 ఫిబ్రవరి,2025 మంగళవారం|పేజీలు:9
www.epaper.navabhoomi.in

# మాజీ మల్లారెడ్డి భూకబ్జా చేశారు..

- మైసమ్మ గూడెంలో మల్లారెడ్డి యునివర్సిటీలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే మల్లారెడ్డి 7ఎకరాల భూమి కబ్జా: బాధితులు ఆరోపణ
- కోర్టు ఉత్తర్వుల మేరకుమైసమ్మగూడలోని మల్లారెడ్డి యునివర్సిటీలో సర్వే నిర్వహించిన మేడ్చల్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది
- తమ భూమిలో మల్లారెడ్డి యునివర్సిటీ నిర్మించారని బాధితులు బహుదూర్ పల్లికి చెందిన పిట్ల యాదగిరి, పిట్ల సత్తెమ్మ వంశపారంపర్యంగా వచ్చిన భూమిని చామకూర మల్లారెడ్డి కబ్జా చేశారని కోర్టులో పిటిషన్





**మేడ్చల్ –నవభూమి బ్యూరో–** మేడ్చల్ జిల్లా మైసమ్మగూడ మల్లారెడ్డి యూనివర్సిటీలో మేడ్చల్ రెవెన్యూ అధికారుల సర్వే నిర్వహించారు.పూర్తి చేసి రిపోర్టు ను, అడ్వకేట్ కమీషనర్ అందజేస్తామని తెలిపారు, సర్వే నంబర్ 641,642,643,644,641 AA లో మొత్తంగా 7 ఎకరాల భూమిని కబ్జా చేసి మల్లారెడ్డి యూనివర్సిటీ నిర్మించాడని కోర్టుకు వెళ్ళారు బహదూర్ పల్లి గ్రామానికి చెందిన పిట్ల యాదగిరి, పిట్ల సత్తెమ్మ. తమకు వంశ పారపర్యంగా వస్తున్న భూమిని చామకూర మల్లారెడ్డి,అధికారం అడ్డు పెట్టుకొని కబ్జా చేశాడని, తమకు న్యాయం కావాలని 2014 నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్నామని ఆరోపించారు. ఫిబ్రవరి 2వ తారీకు కోర్టు ఉత్తర్వుల ప్రకారం భూమిని సర్వే చేయాలని,మల్లారెడ్డి యూనివర్శిటీలోని భూమి కబ్జాకు గురైందా లేదా అనేది సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో సోమవారం మల్లారెడ్డి యూనివర్సిటీకి చేరుకున్న మేడ్చల్ మండల రెవెన్యూ సిబ్బంది,సర్వే పూర్తి చేసి రిపోర్టును అడ్వకేట్ కమిషనర్ అందజేస్తామని తెలిపారు.అయితే సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను మొదట కళాశాలలోనికిఅనుమతించకుండాసిబ్బంది ఇబ్బందులకు గురి చేశారు .తర్వాత మల్లారెడ్డి యూనివర్సిటీ మేనేజింగ్ డైరెక్టర్ మహేందర్ రెడ్డి రెవెన్యూ అధికారుల తో కలిసి వెళ్ళి సర్వే పూర్తి చేశారు.పిట్డల యాదగిరి కోర్టు ను ఆశ్రయించారు.

# హైడ్రాకు మరో కీలక బాధ్యత అప్పగించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి–** తెలంగాణలో ఇసుక తవ్వకాలు, రవాణాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా ఉన్నతాధికారులకు సోమవారం హైదరాబాద్‌లో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా పటిష్టమైన చర్యలకు ఉపక్రమించాలని చెప్పారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇసుక రీచ్‌ల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.వీటిని జిల్లాల వారీగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలన్నారు

## కాంగ్రెస్ నాయకులు కొలన్ హన్మంత్ రెడ్డికి ఆహ్వానాలు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు డివిజన్లలోని కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని పలు శుభకార్యాలకు మరియు కల్యాణ పత్రికలు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేసి ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరిన నియోజకవర్గ ప్రజలు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో సీపీఎం పార్టీ ప్రజా సంఘాలతో భారీ ఎత్తున ధర్నా



**హైదరాబాద్, ఫిబ్రవరి10, నవభూమి ప్రతినిధి-** ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో సీపీఎం పార్టీ ప్రజా సంఘాల తో భారీ ఎత్తున ధర్నానిర్వ హించారు. ఆ ధర్నా లో వివి ధ ప్రజా సంఘాల తో పాటు తెలంగా ణ జానపద పరి రక్షణ జేఏసీ (సిని మా, సకల జాన పద కళలు, కళా కారుల సంక్షేమం) సంబంధించిన టీజేపీ జాక్ కళా కారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలం గాణ రాష్ట్రం లోని వివిధ జానపద కళలు, కళాకారు ల సంక్షేమం కోసం 500 కోట్ల రూపా యల బడ్జెట్ కేటా యించి తెలంగాణ జానపద డవలప్ మెంట్ కార్పొరేష న్ ఏర్పాటుచేయా లని. ప్రతి కళా కారునికి పెన్షన్ ఇవ్వాలని, గృహ వసతి, బస్ పాస్, జీవిత భీమా పథ కాన్ని అమలు చేయాలని, కళల పోషణ కోసంవారి ప్రదర్శనలు ప్రభు త్వం ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రూప్ కు వేష భూషనాల కొను గోలుకు 50 వేల రూపాయలు కేటా యించాలని. ప్రద ర్శనలు నిర్వ హిం చేందుకు ప్రతి గ్రామ పంచాయి తీ కార్యాలయ ఆవరణ లో మినీ ప్రదర్శన హాల్ ను నిర్మించాలని, దేవా దాయ ధర్మా దాయ ఆధీనంలో ఉన్న ఆలయాల్లో భక్తుల కోసం ప్రతి వారానికి 4 రోజు లు కళా ప్రదర్శన చేయించి కళా కా రుల కు నగదు గౌరవ భృతిని ఇస్తూ కళలను పునరు జ్జీవింప చేసేందుకు పాల కులు తక్ష ణమే జాన పద కళల పరి రక్షణ పాలసీ ని ప్రకటించాలని టీజేపీ జాక్ డిమాండ్స్ చేసింది

## కాపులకు కుల గణన నివేదిక న్యాయం జరగలేదు: తెలంగాణ మున్నూరు కాపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి-** కాపులకు కుల గణన నివేదిక న్యాయం జరగలేదని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య మాట్లాడుతూ విమర్శించారు సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 44 లక్షలు ఉన్న కాపులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు తక్షణమే కులగనను తిరిగి చేపట్టాలని ఆయనచేయాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని కాపులకు అన్యాయం చేశారని ఆయన విమర్శించారు ప్రముఖ జర్నలిస్ట్ విటల్ మాట్లాడుతూ కాపులం న్యాయం జరగాలంటే కులగనన ను తిరిగి చేపట్టాలని డిమాండ్ చేశారు. 3 శాతం ఉన్న ఓసీలను 17లక్షల పెంచి లెక్క చెబుతున్నారని ఆయన విమర్శించారు ఏ కులాలకు పేరు గాని పెరుగనిది రెడ్ల కమ్యూనిటీకి ఎలా పెరుగుతుందని ఆయన ప్రశ్నించారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ మాట్లాడుతూ కాపుల జనాభాను 17 లక్షల తగ్గించారని విమర్శించారు రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసంపల్లి వెంకన్న మాట్లాడుతూ కాపులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షురాలు తాడెం రజిత మాట్లాడుతూ కాపులకు న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ కాపులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు హరిశంకర్ మధుకర్ వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# రంగరాజన్‌పై దాడి చేసిన దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి

■ జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 10, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ చిలుకూరు బాలాజీ టెంపుల్ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చేసిన దోషులను రాష్ట్ర ప్రభుత్వము వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జనసేన రాష్ట్ర నాయకులు అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శ్రీ చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ బొంగునూరి మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, వీర మహిళా విభాగం అధ్యక్షురాలు కావ్య, రంగరాజన్ నివాసమునకు వెళ్లి దాడికి జరిగిన పరిస్థితులను తెలుసుకొని పరామర్శించారు .ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రంగరాజన్ పై దాడి చేయడం భాధకరమన్నారు. రంగా రాజన్ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. జన శ్రేణులు వారికి అండగా ఉంటారని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 10, (నవభూమి ప్రతినిధి) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. సోమవారం కూకట్ పల్లి బాలాజీ నగర్ ఆర్యవైశ్య బస్తీ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయ పున: ప్రారంభం, శ్రీ వాసవి మాత విగ్రహ మూర్తి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ను వేద బ్రాహ్మణ ఆశీర్వచనములతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దైవ సమానులు వారి గురువర్యులైన స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం, వారి తల్లిదండ్రులైన స్వర్గీయ మందుల చంద్రయ్య, లలితమ్మ దంపతుల ఆశీస్సులతో వడ్డేపల్లి రాజేశ్వరరావు చేతుల మీదుగా భక్తులకు శ్రీ లలితా విష్ణు సహస్ర నామ స్తోత్రాలు, భగవద్గీత పుస్తకములను ఆర్యవైశ్య సంఘం బస్తీ అధ్యక్షులు మందుముల మమత సంతోష్ కుమార్ గుప్త దంపతులు వారి సౌజన్యంతో ఆవిష్కరింపజేసి భక్తులకు పుస్తకాలను అందజేశారు.

# కన్జర్వేషన్ జోన్ రైతుల పాలిట శాపం

■ జోన్ మార్పిడి కోసం ఉద్యమిస్తా:జిల్లా అధ్యక్షులు డాక్టర్ మాల్లా రెడ్డి

■ రైతులు స్వంత ఇళ్లు కట్టుకోనే పరిస్థితి లేదు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** ఎచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ లో ఉన్న కంజర్వేషన్ జోన్ రైతులకు శాపంగా మారిందని,గత 11 సంవచ్చారాలుగా మార్పునకు నోచుకోవడం లేదని రైతులకు అనుకూలంగా జోన్ మార్పిడి కోసం బిజెపి తరుపున త్వరలో ఉద్యమిస్తున్నట్లు మేడ్చెల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మాల్లారెడ్డి అన్నారు.గండిమైసమ్మ లోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మల్లారెడ్డి వివరాలను వెల్లడించాడు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం7257 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో 2013 లో హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ ను రూపొందించారన్నారు,హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో 70 మండలాలు,24 మున్సిపాలిటీలు,8 మున్సిపల్ కార్పొరేషన్స్ తో 750 గ్రామాలు ఉన్నాయన్నారు,మాస్టర్ ప్లాన్ వల్ల అభివృద్ధి దేవుడెరుగు రైతులకు శాపంగా మారిందని,రైతులు సొంత ఇల్లు నిర్మించుకునే పరిస్థితి లేదన్నాడు,ఔటర్ రింగ్ రోడ్డు లోపల ప్రాంతాలన్నింటిని మున్సిపాలిటీలుగా మార్చడం వల్ల మాస్టర్ ప్లాన్ ను సమీక్షించి రైతులకు అనుకూలంగా జోన్లు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు, లేనపక్షంలో రైతుల పక్షాన ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు పి.కృష్ణా రెడ్డి జిల్లా బిజెపి జిఎస్ విగ్నేశ్వర్, జీవించేలా అధ్యక్షులు గౌనె మాల్లారెడ్డి, మాజీ మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల కష్ట సుఖాలలో తోడుగా దయాకర్‌రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి– తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి కి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ తుంబూరి దయాకర్ రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల కష్ట సుఖాలలో తోడుగా ఉంటూ ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని లింగాల అన్నారు

# 16000 మెగావాట్లకు చేరువలో విద్యుత్ డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి– వేసవి యాసంగి పంటల ప్రభావంతో రాష్ట్రంలో భారీగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్. గతేడాది మార్చిలో వచ్చిన అత్యధిక డిమాండ్లు ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఎదుర్కొంటున్న తెలంగాణ విద్యుత్ సంస్థలు గత ఏడాది మార్చిలో ఏర్పడిన రికార్డు స్థాయి అత్యధిక డిమాండ్ 15623 మెగావాట్లు. ఈనెల 7వ తారీఖున ఎదుర్కొన్న అత్యధిక డిమాండ్ 15920 మెగా వాట్లు. ఎలాంటి సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న పంపిణీ సంస్థలు డిమాండు ఎంతగా పెరిగిన దానికి తగ్గట్టుగా సరఫరా అందిస్తాం – ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు రానున్న రోజుల్లో మరింతగా డిమాండ్ పెరుగనున్న నేపథ్యంలో రేపు విద్యుత్ సంస్థల అధికారులతో రివ్యూ నిర్వహించనున్న ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు

# మధుసూదన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్, ఎమ్మెల్యే హామీ




మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి : మధుసూదన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఆదివారం మధుసూదన నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు హాజరయ్యారు. కాలనీకి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయించాలని కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యగా ఉన్న జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్‌లో ఎండోమెంట్ స్థలంలో నివాసం ఉంటున్న ప్రజలకు ప్రత్యేక జీవో తీసుకోవచ్చు క్రమబద్ధీకరణ చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే మల్లికార్జున నగర్‌లో యుఎల్‌సిలో నివాసం ఉంటున్న ప్రజలకు 118 జీవో ప్రకారం ఇలా క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో మల్కాజిగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ జి సూర్యనారాయణ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 8 మందికి రెండు రోజులు జైలు

ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 10: ఖానాపురం హవేలీ పోలీసులు చేపట్టిన డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన ఎనిమిది మంది వాహనదారులకు రెండు రోజులు జైలు శిక్ష , ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి వై. బిందుప్రియ తీర్పు వెల్లడించారని ఇన్‌స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు

# హైదరాబాద్‌కు 12 మంది నేపాల్ మీడియా ప్రతినిధులు

హైదరాబాద్ , ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి– స్వాగతం పలికిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు. విభిన్న రంగాలలో అమలు చేస్తున్న వృద్ధి ప్రాధాన్యతలు, సాధిస్తున్న ప్రగతి, సామాజిక పరిస్థితులు, చారిత్రక , సాంస్కృతిక వైభవం పై సదవగాహన కల్పించి, ఆయా దేశాలతో అనుబంధాన్ని పరిపుష్ట పరిచేందుకు భారత విదేశీ వ్యవహారాల శాఖ కృషి చేస్తున్నది. అందులో భాగంగా పబ్లిక్ డిప్లొమసి , మీడియా అవుట్ రీచ్ కార్యక్రమం కింద ఫారిన్ మీడియా డెలిగెట్ల పర్యటనలను ఏర్పాటు చేస్తున్నది. అందులో భాగంగా ఈ నెల 5 నుండి 12 మంది నేపాల్ మీడియా బృందం మన దేశంలో పర్యటిస్తున్నది. ఈ బృందం పర్యటన లో ఖాట్మండులోని భారత ఎంబసీ అధికారి బాసిస్ట్ నందన్ , భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు నితిన్ గౌతం, చంద్రేశ్వర్ సింగ్ లు పాల్గొంటున్నారు. నేపాల్ మీడియా బృందం లో సునీల్ ఒలి బిశ్వాస్ రెగ్మి సుదర్శన్ సపోటా కమల్ కుమార్ బస్నెట్ సరస్వతి దకల్ సుజిత్ మహత్రాథ ఖనల్ దిలీప్ పౌడెల్‌అమన్ కొయిరాలాకిరణ్ కుమార్ ఉపాధ్యాయ నిర్మల్ ఘిమిరే బిష్ణు ప్రసాద్ జంకాల్ లు ఉన్నారు. ఈ నెల 13 వరకు హైదరాబాద్ లో పర్యటిస్తుంది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రముఖ ఫార్మా కంపెనీ అయిన భారత్ బయోటెక్, మేనేజ్మెంట్ విద్యను అందిస్తున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ , రామోజీ ఫిల్మ్ సిటీలను నేపాల్ మీడియా డెలిగేట్లు సందర్శిస్తారు. అలాగే చారిత్రక వైభవ నిలయాలుగా ఉన్న చార్మినార్ తో పాటు గోల్కొండ కోట ను సందర్శిస్తారు. నేటి సాయంత్రం వారణాసి నుండి శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న నేపాల్ మీడియా కు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు స్వాగతం పలికారు.

# పోచారం మున్సిపాలిటీలోని జయపురి కాలనీ అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి– పోచారం మున్సిపాలిటీలోని ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న జయపురికాలనీ సర్వే నెంబర్ 563, 559 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, రోడ్లు,పార్కు స్థలాల కబ్జాలపై పలువురు కాలనీ ప్లాట్ల యజమానులు సోమవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు,ప్లాట్ల యజమానులైన సీనియర్ పాత్రికేయుడు మామిడి సోమయ్య, అడ్వకేట్ ఏనుగు రామారావు, జగదీష్ కుమార్, లలిత, శ్రీనివాస్ తదితరులు హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 1968లో ఘట్కేసర్ గ్రామ పంచాయతీ అనుమతితో చేసిన 56.35 ఎకరాల జయపురి కాలనీ లే-అవుట్ పై ఇటీవల కన్నేసిన కొందరు భూకబ్జాదారులు, రియల్టర్లు,స్థానిక రాజకీయ నాయకులు కాలనీలోని పబ్లిక్ రోడ్లను, పార్కు స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు. తాము ఆ కాలనీ లే-అవుట్ లో 2004-2005లో ప్లాట్లు కొనుగోలు చేశామని, భూకబ్జాదారులు పబ్లిక్ రోడ్ల ఆక్రమణలతో పాటూ తమ ప్లాట్లను కూడా కబ్జా చేస్తూ కాలనీలోకి తమను రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. స్థానిక రాజకీయ నాయకులు,రియల్టర్లు, బిల్డర్లయిన సింగిరెడ్డి రాంరెడ్డి, కోలా మహేష్, దుర్గారెడ్డి, బాబా,మాధవరెడ్డి,వెంకటేశ్వర రావు తదితరులు జయపురి కాలనీ ప్లాట్లను, రోడ్లు,పార్కులను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. దీనిపై తాము స్థానిక మున్సిపల్ కమీషనర్ కు, పోచారం పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని, దీంతో ఆక్రమణలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రోడ్లు, పార్కులను, పేదల ప్లాట్లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వారు హైడ్రా కమీషనర్ ను కోరారు.

# మైసమ్మ నగర్ బి బ్లాక్ బస్తీ నూతన కార్యవర్గం

■ నూతనంగా ఎన్నికైన వారిని సన్మానించిన బస్తీ ప్రజలు



కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి) జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మనగర్ బి బ్లాక్ బస్తీ కమిటీ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో స్కూటర్ గుర్తుపై పోటీ చేసిన ప్యానెల్ గెలుపొందింది. బస్తీలో మొత్తం 464 ఓట్లు ఉండగా అందులో 399 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షులుగా పోటీ చేసిన బసవప్పకు 184, పిల్లి ఆంజనేయులుకు 114, జమేదార్ సంతోష్‌కు 79 ఓట్లు వచ్చాయి. బసవప్ప 70 ఓట్లతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన బండారి రవిందర్‌రెడ్డికి 251 ఓట్లు పోలవగా బిఎస్ఆర్ నానికి 107 ఓట్లు వచ్చాయి, రవిందర్‌రెడ్డి 144 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అదే విధంగా కోశాధికారిగా పోటీ చేసిన భానుచందర్‌కు 144 ఓట్లు రాగా శ్రీకాంత్ యాదవ్‌కు 209 ఓట్లు పోలయ్యాయి. శ్రీకాంత్ యాదవ్ 65 ఓట్లతో గెలుపొందారు. అనంతరం బస్తీ పెద్దలు, ప్రజలు నూతనంగా గెలిచిన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బసవప్ప, రవిందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి లు మాట్లాడుతూ బస్తీ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని, తమ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

■ ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు





కూకట్ పల్లి, ఫిబ్రవరి 10, (నవభూమి ప్రతినిధి) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలో గల శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, గూడెపు నాగరాజు, సాదు ప్రతాప్ రెడ్డి, సునీల్ యాదవ్, శివ చౌదరి గొట్టిముక్కల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు

# కొంపల్లి మున్సిపాలిటీలో రూ.1.2 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిటీ పరిధిలోని ఛాంద్ర విలాస్, సిల్వర్ లీఫ్, అపర్ణా పాల్మ్ గ్రోవ్స్, రాయల్ పార్క్-2 వడ్డేర బస్తీ ప్రాంతాల్లో రూ. 1.2 కోట్లతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ యుజిడి పనులను ఈ రోజు విప్పు ఎమ్మెల్యే శ్రీ వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వివేకానంద మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, ప్రజలకు మెరుగైన పారిశుధ్య నీటి పారుదల సౌకర్యాలనుఅందించడానికి ఈ యుజిడి ప్రాజెక్టు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందిని. ప్రజలకు అధునాతన వసతులు అందించేందుకు తాను అన్నివిధాల కృషి చేస్తున్నానని అన్నారు.అనంతరం త్వరితగతిన ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేవేందర్ యాదవ్, రవీందర్ యాదవ్, వినోద్, ప్రవీణ్ రావు, దప్పు కిరణ్, లక్మణ్, సంగీత రెడ్డి, కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు

# నిజాంపేట్ మధురనగర్ అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రు.51,000/- విరాళం



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా నిజాంపేట్ గోకుల్ కన్స్ట్రక్షన్ ప్రోప్రైటర్లు మధుసూదన్ రెడ్డి, తిరుపాలయ్య రూ.51,000/-ను అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రెడ్డి, పి.రాంబాబు , సిహెచ్ లింగయ్య ,మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గార్లకు అందజేశారు

# కుత్బుల్లాపూర్ జంట సర్కిల్‌లో ప్రజావాణి

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ - గాజులరామరం సర్కిల్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది.కుత్బుల్లాపూర్ లో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఫిర్యాదులు,రాగా, గాజుల రామం సర్కిల్ లో




టౌన్ ప్లానింగ్, హెల్త్ శానిటేషన్ సమస్యలను పరిష్కరించాలని జంట సర్కిల్ బిసిలు నర్సింహా, మల్లారెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేశారు.

# మున్నూరు కాపుల సంఖ్యను కావాలనే తగ్గించారు:ఎంపీ





**హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వేలో తమ సామాజిక వర్గం జనసంఖ్యను తక్కువ చేసి చూపడాన్ని మున్నూరుకాపులు తీవ్రంగా ఖండించారు. జనాభాలో అత్యధికులుగా ఉన్న తమను తక్కువ చేసి చూపి ప్రభుత్వం అవమానించిందని, అగౌరవపర్చిందని, అణచివేతకు పాల్పడుతుందని మున్నూరుకాపు ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా జరిపించిన సర్వేకు వ్యతిరేకంగా హైదరాబాద్ నగరంలో 10లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించాలని మున్నూరుకాపు ప్రముఖులు నిర్ణయించారు. మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ పిలుపు మేరకు"కులగణన ఫలితాలు-జరిగిన తప్పిదాలు' అనే అంశంపై మున్నూరుకాపు ప్రముఖులు సికింద్రాబాద్ సిక్కు విలేజ్ విహెచ్ ఆర్ బంకిట్ హాల్లో అత్యవసరంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ కోవా లక్ష్మణ్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితర ప్రముఖులు ఈ కులగణన సర్వేను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే రీసర్వే జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్థార్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రి సంజయ్ మాట్లాడుతూ, మున్నూరుకాపు సామాజిక వర్గం రాష్ట్రంలో అత్యధికులుగా ఉన్నందునే బీజేపీ, కాంగ్రెస్ లు రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా పలుమార్లు మున్నూరుకాపు నాయకులను నియమించడం జరిగిందన్నారు.ఈ సభకు ముందు మున్నూరుకాపులను కార్యోన్ముఖులను చేసేందుకు, మరింత ఉత్సాహాన్ని నింపేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆ తర్వాత మనకు నష్టం చేయాలని చూసిన పాలకులకు దడ పుట్టేలా 10లక్షల మందితో భారీ బహిరంగ సభ జరుపుదామన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ,సందర్భం వచ్చినప్పుడల్లా మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగుతూ పాలకులపై వత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు.మన జనాభా తక్కువ చేసి చూపిన ఈ కులగణనను అంగీకరించే ప్రసక్తే లేదని, వెంటనేరీ సర్వేకు ముక్తకంఠంతో డిమాండ్ చేద్దామన్నారు. రాజకీయాల కు అతీతంగా మున్నూరుకాపు మరింత సంఘటితమై శక్తిని నిరూపించే సమయం వచ్చిందని వివరించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ,మున్నూరుకాపు కులం పుట్టినందుకు మనమందరం కూడా గర్వ పడుదామన్నారు. బలవంతుడిని బలహీనపర్చే, రాజకీయ ఎదుగుదలను అడ్డుకునడం లో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు.పాలకుల కుట్రలు, కుయుక్తులను చేధించుకుంటూ రాజ్యాధికారం సాధించుకునే దిశగా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుదామన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ఇది మంచి సమావేశం,రాజకీయాలకు అతీతంగా మనమందరం ఒకే వేదికపైకి రావడం సంతోషదాయకం అన్నారు. ఇది రేవంత్ రెడ్డిని తల్చుకునే సందర్భమన్నారు.రేవంత్ మనకు నష్టం చేసేందుకు,కష్టం కలిగించేందుకు కుట్రకు దిగితే, మన ఐక్యతను, చైతన్యాన్ని దేశానికి చాటి చెప్పేందుకు సంసిద్ధం అవుతున్నామన్నారు. కులమే మనకు ప్రధానం, దాని బాగు, ప్రయోజనాలే మనందరికి ముఖ్యమని చెప్పారు. మనలో ఉన్న ఐక్యత, చైతన్యం, క్రమశిక్షణ, పట్టుదల, కార్య దీక్షాదక్షతలను చూసే మొదట నాకు,ఆ తర్వాత డాక్టర్ లక్ష్మణ్ కు పదవులు వచ్చాయని ఎంపీ వద్దిరాజు వివరించారు. సమావేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్ మాట్లాడుతూ, మన జనాభాను తక్కువ చేసి చూపడంసహించలేని తప్పిదమని వ్యాఖ్యానించారు. ఇందుకు నిరసనగా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మున్నూరుకాపు సంఘం యువత అధ్యక్షుడు బండి సంజీవ్ మాట్లాడుతూ,మన జనాభాను తగ్గించి వెల్లడించిన సర్వే నివేదిక చిత్తు కాగితంతో సమానమన్నారు.ఈ కులగణన నివేదికను తీవ్రంగా వ్యతిరేకిస్తూ జిల్లా,మండల కేంద్రాలలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను తగులబెట్టి మన సంఘటిత శక్తిని నిరూపిద్దామని మున్నూరుకాపు మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క చెప్పారు.ఈ సందర్భంగా "జై మున్నూరుకాపు జైజై మున్నూరు కాపు", "వర్థిల్లాల్లి వర్థిల్లాల్లి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి ",""పోరాడుదాం పోరాడుదాం మన న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుదాం"," జరిపించాలి జరిపించాలి కులగణన తప్పులతడకగా ఉన్నందున, దీనిని రద్దుపర్చి రీసర్వే జరిపించాలి" అంటూ ముక్తకంఠంతో నినదించారు. సమావేశంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ,మన జనాభాను తగ్గించి చూపడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయమైన వాటా సాధనకు మహెూద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని, భారీ బహిరంగ సభ జరుపుదామన్నారు.సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న,మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, నన్నపనేని నరేందర్,సోమారపు సత్యనారాయణ,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, రౌతు కనకయ్య, సుంకర బాలకిషన్,కొత్త లక్ష్మణ్, తెలంగాణ విఠల్,ఎడ్ల రవి, ఉగ్గే శ్రీనివాస్, పిడికిలి రాజు, దుర్గం రవీందర్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్, ఊసా రఘు, లవంగాల అనిల్, జైపాల్ రెడ్డి,పర్వతం సతీష్,పర్వతం వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు సమావేశానికి హాజరయ్యారు. సమావేశం అనంతరం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య విలేకరులతో మాట్లాడుతూ తదుపరి కార్యాచరణను ప్రకటించారు.

కులగణన బోగస్ సర్వేను నిరసిస్తూ జిల్లా,మండల కేంద్రాలలో ఆందోళనలు చేపట్టి కలెక్టర్లు, తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. అలాగే, ప్రభుత్వ దిష్టిబొమ్మలను తగులబెడుతామని, ఎమ్మెల్యేలను కలిసి వెంటనే కులగణన రీసర్వే జరిపించాలని డిమాండ్ చేస్తామని వివరించారు.


# జగద్గిరిగుట్టలో బస్ డిపోకి 10 ఎకరాల కేటాయించాలి: ఆకుల సతీష్ టీమ్

■ జగద్గిరిగుట్టలో బిఆర్ఎస్ హయాంలో బస్ డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కేటిఆర్, ఎమ్మెల్యే వివేక్ విఫలం






**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రం అన్ని జిల్లాల నుంచి జగద్గిరిగుట్టలో ప్రజలు ఉండటం వల్ల రోజు 80 జిల్లా బస్సులు రావడం మరియు రాత్రిపూట 40 బస్సులు పార్కింగ్ సమస్యతో ఇబ్బంది పడడం గత పై సంవత్సరాలుగా ఖాళీ ప్రదేశం ఎక్కడ లేకుండా నిర్మాణం జరగడం వల్ల లోకల్ జిల్లా బస్సుల వల్ల ట్రాఫిక్ రద్దీ వల్ల ప్రతిరోజు నరకం ప్రజలు చూస్తున్నారు. కావున జగద్గుగిరిగుట్ట బస్ డిపో కోసం హెచ్ఎంటి నందు సర్వేనెంబర్ 50లో 10 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని అదేవిధంగా ప్రభుత్వం కూడా బస్టాండ్ నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని కోరుతు, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి కేటీఆర్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద 2019 ఎంపీ ఎన్నికల్లో బస్ డిపో ఏర్పాటు చేస్తామని ఎన్నికల తర్వాత హామీ మర్చిపోయిన ప్రజలకు ట్రాఫిక్ నరకం రాత్రిపూట పార్కింగ్ లో ఉన్న 40 బస్సులు డ్రైవర్లు బాధలు వర్ణనాతీతం. తక్షణమే కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన బస్సు డిపో ఏర్పాటుకు ప్రభుత్వ



స్థలము నిధులు కేటాయించి మీనీ తెలంగాణ అయినా జగద్గిరిగుట్ట ట్రాఫిక్ కష్టాలను తీర్చాలని ఆకుల సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, సుహాసిని అరుణ్ రావు, కవితా రెడ్డి పాండు తదితరులు పాల్గొన్నారు.

## రిచ్ మైండ్స్ ఎలిమెంటరీ స్కూల్‌లో ఏర్పాటు సిన టెస్టి ఫుడ్ ఫెయిర్ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ -ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం,హెచ్ఏయల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ రిచ్ మైండ్స్ ఎలిమెంటరీ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెస్టి ఫుడ్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వండిన రుచికరమైన వంటలు తిని కూన శ్రీశైలం గౌడ్ ఆనందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముందుగా రుచికరమైన పదార్థాలు తయారుచేసిన విద్యార్థులను అభినందించారు. విద్యతో పాటు సమ సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తిత్వం కూడ అలవర్చుకోవాలన్నారు. నైతిక విలువలు,నైపుణ్య అభివృద్ధి పెంపొందించే అంశాలపై దృష్టి సాధించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అన్ని రంగాలపై అవగాహన కల్పించాలన్నారు..ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహమ్మద్ మెహబూబ్ అలీ, అకాడమిక్ డైరెక్టర్ మహమ్మద్ బిలాల్, ప్రిన్సిపల్ మంజుల సురేఖ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీర్జా రషీద్ బేగ్, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ విప్‌గా నియమించబడిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కి శుభాకాంక్షల వెల్లువ







**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ అసెంబ్లీ విప్ గా నియమింపబడిన ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్‌ని ఈ రోజు ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎర్.ఎస్ పార్టీ నాయకులు కార్తీక్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, అంజి ముదిరాజ్, బాలు నేత, సతీష్ గటోజి, రషీద్, కొండా శ్రీనివాస్,తేజ యాదవ్, అభిరామ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# నిజాంపేట్‌లో ప్రభుత్వ భూమి కబ్జాపై

# పార్టీల కతీతంగా కలెక్టర్‌కు ఫిర్యాదు

- ప్రభుత్వం భూముల అక్రమ నిర్మాణాలు కూల్చివేసి, కబ్జాదారునిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- నిజాంపేట్ డంపింగ్ యార్డ్ స్థలం, ప్రభుత్వం స్థలాలు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి











**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** సర్వేనెంబర్ 233/21, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలో శ్రీ సాయినాథ్ కాలనీ శివాలయం పక్కనే ప్రభుత్వ భూమి 1,100 గజాల ప్రభుత్వ స్థలాన్ని నిన్న ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేసుకుంటున్న నేపథ్యంలో ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసినా సరైన విధంగా స్పందించకపోవడంపై ఫిర్యాదు చేయడంమే కాకుండా, ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణం కూల్చివేసి కబ్జాదారుడు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పార్టీలకతీతంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీల గోపాల్ రెడ్డి బీజేపీ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు, వివిధ పార్టీల సీనియర్ నాయకులు కలిసి కలెక్టర్ కు, అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ డంపింగ్ యార్డ్ ప్రగతి నగర్ డంపింగ్ యార్డ్ స్థలాలు, కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలకు అతీతంగా మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ,కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.అదే విధంగా ప్రజాప్రతినిధులు,నాయకులు కార్పొరేషన్ పరిధిలో భూ కబ్జాలకు గురి కాకుండా పార్టీలకతీతంగా ఆయా పార్టీల నాయకులు కలిసి ముందుకు రావాలని మాజీ మేయర్ తెలియజేశారు.

# హిందూ ధర్మం ఎన్నో నదులను

# తనలో కలుపుకునే మహాసముద్రం వంటిది

- తెలంగాణలో రామ రాజ్యం పేరుతో రావణ రాజ్యం చేస్తామంటే తీవ్ర చర్యలు
- ఎంతో ప్రాచీనమైన హిందూ ధర్మాన్ని ఆచరించే ప్రజల్లో ఎవరి నమ్మకాలు వారివి
- జీవిత పర్యంతం ధర్మానికే కట్టుబడి జీవించిన శ్రీ రాముని జీవన విధానానికి ఈ చర్యలు విరుద్ధం
- దుండగుల దాడిలో గాయపడి నిర్వేదంలో వున్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్‌ను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ





**హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి-** రంగరాజన్ పై దాడికి పాల్పడిన వారి పై చట్ట పరంగా తీవ్ర చర్యలకు ఆదేశం ఇలాంటి ఘటన పట్ల తెలంగాణ సమాజం శాఖలుగా చీలిపోయి భావోద్వేగాలకు లోను కాకుండా సంయమనం పాటించాలని పిలుపు, హిందూధర్మం ఎన్నో నదులను తనలో కలుపుకునే మహాసముద్రం వంటిదని, అదే హిందూ ధర్మం గొప్పతనమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. రామరాజ్యం పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అశాంతిని సృష్టిస్తూ రావణ రాజ్యం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని మంత్రి స్పష్టం చేశారు. కొందరు దుండగుల దాడిలో గాయపడి తీవ్ర విచారంలో వున్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ తో పాటు వారి తండ్రి సౌందర రాజన్ ను మంత్రి సురేఖ వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి అన్నివేళలా అండగా వుంటుందని మంత్రి వారి కుటుంబానికి భరోసానిచ్చారు.

సీఎస్ రంగరాజన్ పై జరిగిన దాడిని మంత్రి సురేఖ తీవ్రంగా ఖండించారు. సంఘవ్యతిరేక శక్తులు తమ స్వప్రయోజనాల కోసం రాముని పేరుతో రాజకీయాలు చేస్తూ, ప్రశాంతంగా సాగుతున్న తెలంగాణ సమాజాన్ని అశాంతికి గురిచేసే చర్యలను ఉక్కుపాదంతో అణచివేస్తామని తేల్చి చెప్పారు. ఎంతో ప్రాచీనమైన హిందూ ధర్మంలో ఎవరి నమ్మకాలు వారివని, తమ నమ్మకాలను ఇతరుల పై రుద్దడం వారి స్వేచ్ఛను హరించడమేనని మంత్రి అన్నారు. తన జీవిత పర్యంతం ధర్మానికే కట్టుబడి జీవించిన శ్రీరాముని పేరుతో హింసకు పాల్పడటం విచారకరమని అన్నారు. ఈ దాడికి కారకులైన వారిని చట్టబద్ధంగా శిక్షిస్తామని తేల్చి చెప్పారు. భవిష్యత్ లో ఇలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చర్యలుంటాయని మంత్రి సురేఖ హెచ్చరించారు.

## చిన్నపిల్లల్లో రక్తహీనత చాలా కామన్



**హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి-** ఈరోజు ఒక కొత్త రకం మిషన్ అమెరికా నుంచి తెప్పించి ఓపెనింగ్ చేయడం జరిగింది దీనివల్ల చిన్న బేబీస్ రక్తం తీసుకోవటము లాబరేటరీ కి పంపించడం హిమోగ్లోబిన్ ఎంత ఉన్నది ఇవన్నీ కూడా రక్తం తీయకుండానే ఈ మిషన్ జస్ట్ కనెక్ట్ చేస్తే దీనివల్ల చాలా సమయము సేవ్ చేయటమైతది మ్యాన్ పవర్ కెమికల్స్ ఇవన్నీ కూడా వేస్ట్ కాకుండా ఉంటాయి దిస్ ఇస్ ద ఫస్ట్ టైం మన ప్రభుత్వ ఆసుపత్రిలో ఇట్లాటి మిషన్ రావటము దీనివల్ల చిన్నపిల్లల్లో ఎవరికైనా రక్తం తక్కువ ఉన్న ఎనీమి అంటాము ఒక్క నిమిషంలో కనుక్కున వచ్చు సో అవసరమైతే రక్తమెక్కించుటమో లేకపోతే దానికి కావాల్సిన పరీక్షలు ఇంకా ఫాదర్గా చేయవలసిన అవసరం ఉంటే చేస్తారు సో ఈ మిషన్ ఫస్ట్ టైం హాస్పిటల్లో ఇన్స్టాల్ చేసినందుకు గవర్నమెంట్ కు థాంక్స్ చెప్తూ సూరత్ సూపర్నెంట్ నిలోఫర్ సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్

## మల్లికార్జున్ నగర్‌లోని శ్రీ మల్లన్న దేవాలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట

### పాల్గొన్న కార్పొరేటర్ సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లోగల శ్రీ మల్లన్న దేవాలయంలో సోమవారం వివిధ దేవతామూర్తుల విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. కాళ భైరవ, దక్షిణా మూర్తి ,విష్ణుమూర్తి ,బ్రహ్మ శ్రీచక్రం సింహ వాహనం ప్రతిష్ట కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమానికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ రావుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## లూలూ మాల్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 10, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి లోని లూలూ మాల్ లో సోమవారం బెహరిన్ దేశానికి చెందిన ఉన్నతాధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు. తెలంగాణ నుంచి వివిధ వ్యాపారాలు, ఎగుమతులు, దిగుమతుల విషయమై బెహరిన్ అధికారులతో మంత్రి మాటా మంతి నిర్వహించారు. ఇరు వర్గాల అధికారులు చర్చలు చేసేందుకు ఈ కార్యక్రమంలో అధికారులకు మంత్రి నగర గుర్తింపు అయినా చార్ మినార్ ప్రతిమను బహుకరించారు. రాష్టంలో పండించిన వ్యవసాయ ఉత్పత్తులు, పండ్లు ఎగుమతుల, దిగుమతుల విషయమై బెహరిన్ దేశస్తులతో మంత్రి చర్చించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్టంలో ప్రభకు సత్సంబంధాలు ఉన్నాయని తమ వ్యాపార కార్యకలాపాల యధావిధిగా కొనసాగిస్తున్నట్లుగా ఆయన తెలిపారు



## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 , నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల) కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, టీజీ టి డి సిఎండి ప్రకాష్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## కోస్గి రైతు మహా ధర్నాకి తరలివెళ్ళిన బీఆర్ఎస్ నేతలు

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 10, (నవభూమి ప్రతినిధి) :** కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండల చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే రైతు మహా ధర్నాకి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బయలుదేరారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో జరిగిన రైతు మహాధర్నాలో రైతులను చూస్తుంటే కొడంగల్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి పీఠం ఎక్కారన్నారు. నియోజకవర్గం ప్రజలకే ఇచ్చిన వాగ్దానాలు రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇలాంటి పథకాలు ఏమి ఇవ్వలేదని రాష్ట్ర ప్రజలకు ఇంకా ఏమిస్తాడని అన్నారు. ఇకనైనా కక్ష పూరిత రాజకీయాలను వదిలిపెట్టి ప్రజలకు ఏదైతే వాగ్దానాలు చేశారు అవి నెరవేర్చాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు, వెముల ఆంజనేయులు, పర్వత సతీష్ కుమార్, పల్లపు బాబు, గౌని శ్రీనివాస్ సాగర్, సిల్వర్ మనీష్, జగదీష్, రాము, భాస్కర్, సంతోష్, పాల్గొన్నారు



## పూలే వారసులైన మాలి కులస్తుల సమస్యలు పరిష్కరించాలి

### ■ డిప్యూటీ సీఎంకు మాలి సామాజిక వర్గ నేతల విజ్ఞప్తి



**హైదరాబాద్, ఫిబ్రవరి 10 , నవభూమి ప్రతినిధి-** పూలే దంపతుల వారసత్వం కలిగిన మాలి కులస్తుల సమస్యలు పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పటేల్, ప్రధాన కార్యదర్శి షిండే తదితరులు సోమవారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మాలి కులస్తులు ఎస్టీలుగా ఉండగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీసీల జాబితాలో చేర్చడంతో అన్ని రంగాల్లో వెనుకబడిపోయామని వారు విజ్ఞప్తి చేశారు. 2008లో వైయస్సార్ సీఎం గా ఉన్నప్పుడు జ్యోతిబాపూలే జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించారని, ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా పేరు మార్చి ప్రజాపాలనను అందించడం శుభ పరిణామం అని తెలిపారు. మాలి కులస్తులకు ఎస్టీ హోదా కల్పించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలి కులస్తులకు టికెట్లు కేటాయించాలని, హైదరాబాదులో మాలి ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించాలని కోరారు. గత అనేక సంవత్సరాలుగా మాలి కులస్తులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, తెలంగాణ యూనివర్సిటీకి సావిత్రి పూలే బాయి తెలంగాణ యూనివర్సిటీగా నామకరణం చేయాలని, ట్యాంక్ బండ్ పై పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. సావిత్రి పూలే బాయి జన్మదిన జనవరి 3ని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం దేశ చరిత్రలోనే సంచలన నిర్ణయం అని.. మాలి కులస్తుల జాతీయ అధ్యక్షుడు విలాసరావు పాటిల్, సావిత్రి బాయ్ పూలే వంశీయులు డాక్టర్ దిలీప్ గణపతి పాటిల్ బృందం డిప్యూటీ సీఎం ఘనంగా సన్మానించారు.

## నేటి సమాజం- వివాహ బంధాలు

# కుటుంబాలపై అవగాహన సదస్సు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా నిజాంపేట శ్రీ రామా స్కూల్ లో బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య,వెస్ట్ జోన్ ఆద్వర్యంలో తెలంగాణ బ్రాహ్మణరాష్ట్ర స్థాయి వివాహ పరిచయ వేదిక నిర్వహించారు..ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.00 వరకు శ్రీ రామ స్కూల్ నిజాంపేట - బాచుపల్లి రోడ్ వద్ద జరిగిన ఈ కార్యక్రమం లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 800 మంది వధూవరుల తల్లిదండ్రుల పాల్గొనడం జరిగింది.పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, సభా వేదిక మీద వక్తలు మాట్లాడుతూ నేటి సమాజం,వివాహ భందాలు, కుటుంబ వ్యవస్థల గురించి వివరించారుఈ కార్యక్రమం లో వెస్ట్ జోన్ జనరల్ సెక్రటేరి రమేష్ కుమార్, ప్రసాద్, కస్తూరి, రామచంద్రరావు, రాఘవ రావు రావు తదితరులు పాల్గొన్నారు



# నిజాంపేట్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు

### భూ కబ్జాదారునిపై కేసుపెట్టక పోవడంలో మతలబ్ ఏంటి,?

### భూ కబ్జా దారుణానికి ఎంఆర్ఓ అండ్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** సర్వేనెంబర్ 23 3/21 ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేసిన కబ్జాదారులపై కేసు పెట్టకుండా తూతూ మంత్రంగా కూల్చివేతలు చేసి, మరి కేసు పెట్టకపోవడంలో ఉద్దేశం ఏమిటో ఎమ్మార్వో నే చెప్పాలని ఆకులు సతీష్ డిమాండ్ చేశారు.భూమిని కబ్జా చేసి కాంపౌండ్ వాల్ కట్టిన వాళ్లపై ఎంత ప్రేమ,, సార్ కేసు ఎందుకు పెట్టలేదు

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన, విద్యావేత్త కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి





**నల్గొండ - ఫిబ్రవరి 10: (నవభూమి ప్రతినిధి)-** ప్రముఖ విద్యావేత్త, ఎన్విరానేమెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గం లో సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. గడచిన 35 సంవత్సరాలుగా కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విద్యారంగంలో విశేష సేవలు అందిస్తూ వస్తున్నారు. ఆయన నామినేషన్ వేయడం పై పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం చివరి రోజు కావడంతో నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల హడావుడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఉదయం 11 గంటలకే తన నామినేషన్ పత్రాలను ఎలక్షన్ ఆఫీసర్ కు అందజేశారు

## హెూటల్ పరిశ్రమ వారు నేరుగా వ్యవసాయదారుల ద్వారా

# కూరగాయలు ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేసుకోండి

- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- కెపిహెచ్బి కాలనీ నూతనంగా ఏర్పాటు చేసిన హెూటల్, రెస్టారెంట్‌ను బండితో కలిసి ప్రారంభించిన మంత్రి తుమ్మల
- వినియోగదారుల మనసు చూర గొన్నపుడే ఏ వ్యాపారమైన విజయ వంతమవుతుంది





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి:** హెూటల్ పరిశ్రమ వారు నేరుగా వ్యవసాయదారుల ద్వారా కూరగాయలు ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. తద్వారా ఇటు రైతులకు అటు హెూటల్ యాజమాన్యాలకు ఎక్కువ లబ్ధి చేకూరడంతో పాటు కల్తీ లేని ఆహార పదార్థాలు లభిస్తాయని పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ ఆరో ఫేస్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లెమన్ రిడ్జ్ హెూటల్, రెస్టారెంట్ ను ఆయన సోమవారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఎవరు ఇంట్లో వంట చేసే పరిస్థితి లేదని, అందరూ హెూటల్స్ పైనే ఆధారపడే పరిస్థితి నెలకొంది అన్నారు. అనంతరంం బండి రమేష్ మాట్లాడుతూ వినియోగదారుల మనసు చూర గొన్నపుడే ఏ వ్యాపారమైన విజయవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. వినియోగదారుల అభిరుచి మేరకు తమ వ్యాపార నిర్వహణ ఉంటుందని, హెూటల్ నిర్వాహకుడు వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, సుధాకర్ ,ప్రకాష్, మద్దూరి రాము, అరుణ్, ఫణి కుమార్, శివ చౌదరి, అజాచ్, సంధ్యా, వనజ, తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యంతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు
- విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ






**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 10 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు అన్నారు. సోమవారం యాచారం మండలంలోని గున్ గల్ ఆదర్శ పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించినట్టు జ్ఞానం పెంపొందించాలని లక్ష్యంతో మెటీరియల్ లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ మెటీరియల్ రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే విద్యార్థులకు సులభమైన పద్ధతిలో అర్థమయ్యే విధంగా ప్రాక్టీస్ పేపర్ గా మంచి ఫలితాలను ఇస్తుందని అన్నారు. ఎలాంటి ఆర్థిక పరమైన వనరులు ఫౌండేషన్ కు లేకున్నా ఒక ఆశయంతో విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీయాలని వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని తమ ఫౌండేషన్ తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చెడును వదిలి మంచి లక్షణాలను అలవర్చుకునేలా చైతన్యవంతం చేయడమే పిఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలలో ఇప్పటివరకు 200 మంది విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ అందించడం జరిగిందని ప్రస్తుతం ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బైలాజికల్ సైన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో మిగతా సబ్జెక్టులతో మెటీరియల్ రూపొందించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఈ మెటీరియల్ను సద్వినియోగం చేసుకొని మంచి లక్షణాలతో ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు ఆకుతోట నరసింహ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు సరఫరా చేసే కంప్యూటర్ల పరిశీలన

**భద్రాచలం జనవరి 10 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకునే బాల బాలికలకు చదువుతోపాటు కంప్యూటర్ ద్వారా మేధాశక్తి మరియు వారిలో దాగివున్న ప్రతిభను పెంపొందించుకోవడానికి ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు పీఎంఆర్సి భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయడానికి కొనుగోలు చేసిన కంప్యూటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు కంప్యూటర్ ద్వారా వారి మేధాశక్తిని పెంపొందించుకోవడానికి ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా ప్రత్యేకంగా ఆన్లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్ బేస్ లెవెల్, ఎక్సెల్ వర్డ్స్, మెయిల్స్, టైపింగ్, గేమ్స్, పజిల్స్, మైన్స్ పార్క్ ప్రోగ్రాం, పెయింటింగ్స్, కార్టూన్స్ మరియు ఇతర కంప్యూటర్ నాలెడ్జ్ కి సంబంధించిన అంశాలు కంప్యూటర్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 90 కంప్యూటర్లు కంప్యూటర్లు లేని పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని, ఏ పాఠశాలకు కంప్యూటర్లు అందిస్తున్నామో పాఠశాల పేరు, గ్యారెంటీ కార్డు అందించి ఆ పాఠశాల కంప్యూటర్లు నిర్వహించే ఉపాధ్యాయులచే రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశిస్తూ విద్యార్థినీ విద్యార్థులు అందరికీ కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు రాజేష్, శేఖర్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్





**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 10 :** ఖమ్మం శివారు ధంసాలపూరం బ్రిడ్జి వద్ద తరచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఖానాపురం హవేలీ, ట్రాఫిక్ పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వంతెనపై రోడ్డు ప్రమాదాల గల కారణాలు విశ్లేషించారు. ఇరువైపులా ప్రమాద సూచిక బోర్డులతో పాటు వంతెన పై రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్స్ బోర్డులు, డీప్ కర్వ్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. తద్వార వేగాన్ని నియంత్రిస్తూ ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో పలు ప్రాంతాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ర్యాష్ డ్రైవింగ్ తో పాటు వంతెన కర్వ్ ఉన్న చోట సరియైన అంచనా వేయకపోవడం, మద్యం మత్తులో వాహనాలను నడపడం అన్నారు. వాహనదారులు ఖచ్చితంగా డ్రైవింగ్ సమయంలో అవగాహన, అప్రమత్తంగా వుంటే సురక్షితమైన ప్రయాణానికి దోహదపడుతుందని అన్నారు.కార్యక్రమంలో ఆర్అండ్ బి డివిజన్ ఇంజనీర్ జి. చంద్రశేఖర్, ఏఈ ప్రవీణ్, ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్, ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు పాల్గొన్నారు.

## రఘునందమ్మకు నివాళులు అర్పించిన, పాల్వంచ పాత్రికేయులు, పట్టణ ప్రముఖులు

**పాల్వంచ ఫిబ్రవరి 10 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణ కేంద్రంగా ఓ న్యూస్ ఛానల్లో విలేకరిగా భాద్యతలు నిర్వహిస్తున్న తోట రామకృష్ణ మాతృమూర్తి తోట రఘునందమ్మ గత నెల 29న మృతి చెందారు. సోమవారం పట్టణ పరిధిలోని శ్రీనివాస కాలనీలో గల అయన స్వగృహంలో దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు పాత్రికేయులు, పలువురు పట్టణ ప్రముఖులు హాజరై వారి ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎండి జైనుల్లా బుద్దీన్, ఏ అబ్బురామ్, జి వీర భద్రం, వి కొండల రావు, టి శ్రీనివాస రావు, బి నాగేశ్వరావు, నజీర్, పట్టణ ప్రముఖులు కె బాలకృష్ణ, కె కనకేష్, సిహెచ్ వీరభద్రం, దాసరి నాగేశ్వరరావు, శీలం సమ్మయ్య గౌడు, బేతంశెట్టి విజయ్, బొమ్మినేని పృధ్వీ చౌదరి, పూసగూడెం మాజీ సర్పంచ్ బాలు నాయక్ లతో పాటు మరి కొంత మంది పాల్గొన్నారు







# కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డిపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి





**కూకట్పల్లి, ఫిబ్రవరి 10, (నవభూమి ప్రతినిధి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డి పై కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. సోమవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రౌండ్ ప్లస్ 2 అనుమతులు తీసుకుని అక్రమంగా అదనంగా మరో మూడు అంతస్తులు అక్రమంగా నిర్మించి కోర్టుకు అబద్దం చెప్పాడని, తక్షణమే చర్యలు చేపట్టి కూల్చివేతలు చేపట్టాలన్నారు. రెండు అంతస్తులు నిర్మించుకోగా కూకట్పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వేధిస్తున్నారని, కింది కోర్టుకు అబద్ధాలు చెప్పిన వ్యక్తిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ తో కాంగ్రెస్ నేతలతో జోనల్ కమిషనర్ ను కలిశారు. కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమ ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయాలని కోర్టు ఆదేశాలు ఉన్నా, కూకట్పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాజ్యాంగం అందరికీ ఒక్కటేనని, కార్పొరేటర్ కు వేరే రాజ్యాంగం ఏదైనా ఉందా అని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. ఒక దశలో యుగంధర్ రెడ్డి, ఆకుల నరేందర్ ముదిరాజ్, మధు గౌడ్ లకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ నేతలకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మధ్య తారాస్థాయిలో వాదోపవాదాలు జరగడంతో అధికారులు మధ్యలో కలుగజేసుకుని సర్ది చెప్పారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 420 అని సంబోధించి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డిని ఉపేక్షించే పరిస్థితి లేదని, ఆవుల రవీందర్ రెడ్డికి కూకట్పల్లి జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు సహకరిస్తున్నారని తీవ్రంగా ఆగ్రహించారు. అధికారుల చేతగాని తనంతోనే హై కోర్టు ఆదేశాలు ఉన్నా కూడా కూల్చివేతలు చేపట్టకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను ప్రశ్నించారు. కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా అదనంగా మరో మూడు అంతస్తుల అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ చెప్పినట్లు యుగంధర్ రెడ్డి అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను పరిశోధనా ధోరణిని ప్రోత్సహిస్తాయి

■ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 10:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే కె.పి.వివేకానంద సుభాష్ నగర్లోని లిటిల్ స్టార్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన రోబోటిక్ గాల అండ్ టెక్ టోపియా సైన్స్ ఫెయిర్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ టెక్నాలజీ పై ఆసక్తి పెంచుకోవడం చాలా అవసరం. ఈ విధమైన ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను పరిశోధనా ధోరణిని ప్రోత్సహిస్తాయి అని, విద్యార్థుల సృజనాత్మకతకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని, ఈ ఫెయిర్లో ప్రదర్శించిన ప్రాజెక్టులు వారి పరిశోధనా నైపుణ్యాలను మెరుగుపరిచేలా చేస్తాయి అని ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, యువ నాయకులు నదీం రాయి, బౌరంపేట్ కౌన్సిలర్ బాల్ రెడ్డి, సిద్ధిఖీ, యాదగిరి హరిబాబు ప్రభాకర్ హరీష్ మరియు స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ అల్తాఫ్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయురాలు ఒసమా, హెచ్ఎం స్వప్న ఇన్చార్జి సుకన్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సీఎం హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**కొత్తగూడెం ఫిబ్రవరి 10 నవభూమి ప్రతినిధి:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం కొత్తగూడెంలోని బంగ్లో స్, కాంట్రాక్ట్ కార్మికుల మస్టర్ అడ్డా వద్ద, పి ఎస్ సి డబ్ల్యూ యు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ (ఉర్దూగర్) ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని, ఈ మహాసభను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు గత ఎనిమిది సంవత్సరాలుగా పెరగలేదన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నయా పైసా వేతనం పెంచకుండా ముఖం చాటేసిందన్నారు. రేవంత్ రెడ్డి హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు తో పాటు సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తానని పిసిసి అధ్యక్షుడి...

## 200 ఏళ్ల పాలనలో నలిగిన భారతావని స్వేచ్ఛను కోరుకోవడంలో

# అనేక ప్రసవ వేదనలు, అణచివేతలు అనుభవించింది

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 , నవభూమి ప్రతినిధి-** 200 సంవత్సరాల పాలనలో నలిగిన భారతావని స్వేచ్ఛను కోరుకోవడంలో అనేక ప్రసవ వేదనలు, అణచివేతలు అనుభవించింది. సూర్యుడు అస్తమించని సామ్రాజ్యంగా పేరుపడ్డ ఆంగ్లేయులు ఏ దేశం నుంచైనా దండుకోవడానికే ప్రథమ ప్రాధాన్యం ఇచ్చారు. వారి హయాంలో అనివార్యంగా అభివృద్ధి జరిగినా అందులో వాళ్ళ అవసరాలే మెండన్నది అందరికీ తెలిసిందే. అలా ఒక వ్యవస్థ పై ఆధిపత్యం చెలాయిస్తూ ఎదురు తిరిగిన ప్రతి వారినీ దండిస్తూ వెలగబెట్టిన తెల్లదొరలకూ వెన్ను చూపడానికి ఒకరోజు వచ్చింది. అదే 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి. మాకు తిరుగేలేదు అన్న దురహంకారంతో తాము చెప్పిందే వేదం అన్నవారి దాష్టీకంతో ప్రజల్లో తిరుగుబాటు ధోరణి మరింత పెరిగింది, తరిమికొట్టేంత ప్రబలింది. అహింస అనే ఒక ఆయుధం వారిని పెవిలియనకు పంపింది. అహింస అన్న పదములోని ఆంతర్యం మౌనం జనాన్ని పోగు చేసేందుకు, భారతీయుల స్వేచ్ఛను, ఆకాంక్షను సుసంపనం చేసేందుకు వజ్రాయుధమై నిలిచింది. మౌనం అంటే అమాయకత్వం కాదు, ఒక శక్తి. అలాంటి శక్తులు మాత్రమే వ్యవస్థను మార్చగలవు. ప్రపంచాన్ని అద్భుతం వైపు తీసుకుపోగలవు. నేడు తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఓటర్లు అలాంటి శక్తిని ఆవాహన చేసుకునే పరిస్థితి కనిపిస్తోంది, దశాబ్దాలుగా ఈ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులు విద్యారంగంలో ఎలాంటి చలనం తీసుకు రాలేదని ఓటర్లు అనేక సందర్భాల్లో బాహాటకంగాఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నుంచి గెలుపొందిన ప్రతి ఉపాధ్యాయ నేత ఆనక రాజకీయ నాయకుడిగా చలామణి అవుతూ స్వప్రయోజనాలకు పెద్ద పీట వేసుకొని ఓటర్ల ఆకాంక్షను ఆలోచనను ఏనాడు పట్టించుకోలేదు. అయితే ఇప్పటివరకు మూసగా సాగుతున్న ఈ ఎన్నిక ఒక్కసారిగా కొత్త ఆలోచనను రేకెత్తించిందనే చెప్పాలి. మూడున్నర దశాబ్దాలకు పైగా విద్యారంగంలో లక్షలాదిమంది చిన్నారులనుమేధావులుగా, ప్రయోజకులుగా మార్చి అద్భుత ఫలితాలు సాధించి అనంతర కాలంలో ఆయా విద్యార్థులు ఎన్నో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడడానికి కారకులైన లోటస్ ల్యాబ్ విద్యాసంస్థల అధినేత, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ దఫా టీచర్స్ ఎమ్మెల్సీగా పోటీ చేయడం ఈ నియోజకవర్గంలో భారీ మార్పుకు సంకేతాలు ఇస్తోంది. ఆయన పోటీ, గెలుపు ఈ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను సమూలంగా మార్చి వేస్తుందన్న అభిప్రాయాన్ని ఓటర్లు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ఎన్నికల కంటే విద్యార్థులకు చదువు చెప్పడంలోనే ఆయన ఆనందాన్ని అనుభవిస్తారు. ఆయన చదువు చెప్పడాన్ని ఆయన ఆస్వాదిస్తారు. అందుకే ఆయన విభిన్న పద్ధతుల్లో చదువులో బలహీనంగా ఉన్న అనేకమంది విద్యార్థుల్లో అద్భుత ఫలితాలు వచ్చేలా సరికొత్త పద్ధతుల్లో విద్యాభ్యాసం చేయించేవారు. అనేక కొత్త పద్ధతుల్లో... అక్షరాలు పలకలేని విద్యార్థులను సైతం ఉత్తములుగా తీర్చిదిద్దిన మేధో సంపత్తి ఆయనది. నిజానికి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన ఆయనకంటే ఆయన అభిమానులు, ఆయన స్నేహితులు పర్యావరణవాదులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఒత్తిడే కారణమని చెప్పాలి. విద్యారంగం ఏటికేడు దిగదుడుపు ఫలితాలు ఇవ్వడాన్ని ఆయన జీర్ణించుకోలేక విద్యా వ్యవస్థ సమూల ప్రక్షాళన కోసం ప్రభుత్వాధినేతలను కలిసి విజ్ఞప్తి చేసిన సంఘటనలు ఉన్నాయి. అంతేకాక విదేశాల విద్యా వ్యవస్థలో ఉన్న ఉత్తమ విధానాలను పరిశీలించేందుకు ఆయన సొంత ఖర్చులతో వెళ్లి వచ్చిన సందర్భాలు అనేక ఉన్నాయి. మూస విద్యా విధానం భావిభారతాన్ని నాశనం చేస్తుందన్న ఆవేదన కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి నిరంతరం వ్యక్తం చేస్తుంటారు. ఆంగ్లేయులు మొదలు వెళ్లిన విద్యవిధానం ఊడిగం చేయడానికి తప్ప వ్యవస్థ బలోపేతానికి ఉపయోగపడదని ఆయన బలంగా నమ్ముతుంటారు. ఒక వ్యక్తి గాని, ఒక వ్యవస్థ గాని అభివృద్ధి సాధించాలంటే విద్యారంగం బలంగా ఉండాల్సిన అవసరం ఉందంటారు. విద్యార్థులు చదువుకు మాత్రమే పరిమితం కాకుండా సామాజిక విలువలు, పర్యావరణ పరిరక్షణపై ఆలోచనలు, కుటుంబ బాధ్యతలు, చివరకు వంటలపై కూడా వారికి అవగాహన ఉండాలని చెప్పడం ఆయన సామాజిక దార్శనికతకు నిదర్శనం. తన పిల్లలతో కూడా అతి చిన్న వయసు నుంచే వంటవార్పుకు దగ్గర చేశాడు. ఒక విద్యార్థి తన మేధోసంపతితో తను మాత్రమే అగ్రస్థానం చేరుకోవడం కాకుండా వంద మందిని ఉద్యోగులుగా మార్చే పారిశ్రామిక ప్రగతికి విద్యార్థుల్లో బీజం వేస్తుంటాడు. ఇలాంటి ఆలోచనపరుడు సమాజం పట్ల బాధ్యత, భావుకత ఉన్న గోపాల్ రెడ్డి... విద్యారంగంలో నెలకొన్న ఒడిదుడుకులు అధిగమించాలంటే ఖచ్చితమైన కార్యాచరణ ఉండాలో తెలిసిన అగ్రగణ్యుడు. ఎలాంటి సమస్యనైనా ఆత్మవిశ్వాసంతో, ఆలోచన దృష్టితో పరిష్కరించుకోవడం మనిషికి సాధ్యమేనని విద్యార్థుల్లో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ను నిరంతరం పెంచే సజ్జనశీలి. అతి పేదరికం నుంచి వచ్చి నేడు విద్యారంగంలో అగ్ర స్థాయిలో నిలబడిన కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విద్యా వ్యవస్థలో నెలకొన్న వైఫల్యాలను సంస్కరించడమే తొలి ప్రాధాన్యంగా భావించి ఎన్నికల



Moment of Pride - Lotus Lap School Directors Receiving the World Amazing Records Award From Hon'ble Governor of A.P.Mr. E S L Narsimhan for National Integrity







రంగంలోకి దూకడం రేపటి తరానికి ఒక మేలు సంకేతం. వ్యవస్థను కానీ, వ్యక్తిని కానీ సంస్కరించే శక్తి ఒక ఉపాధ్యాయుడికి ఉంటుందనేది వాస్తవం. అలాంటి ఉపాధ్యాయ రంగంలో మూడు దశాబ్దాలకు పైగా కృషి చేస్తూ ఉన్న గోపాల్ రెడ్డికి ఈ ఎన్నికల విజయం... విద్యారంగ పెను మార్పుకు ఒక వాహకంగా ఉపయోగపడుతుందని వాస్తవం. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉన్న 25 వేలకు పైగా ఉపాధ్యాయ ఓటర్లు నేడు ఉత్తమ అభ్యర్థి కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి నామినేషన్ వేయడం వారిలో కొత్త ఆలోచనలకు తెర లేపింది. నిజానికి ఆయా ఓటర్లకు వారి వారి సంఘాలు ఉన్నా కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గెలుపును వారంతా అంతర్లీనంగా కోరుకుంటున్నారన్న వార్తలు వస్తున్నాయి. కారణం ఇప్పటివరకు ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన నాయకులు అనంతర కాలంలో రాజకీయ నేతలుగా ఎదిగి సంస్కరణ మర్చిపోయారన్న ఆవేదన వారిలో నెలకొంది. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి అనేక స్కూళ్ల ద్వారా లక్షల విద్యార్థులను అద్భుత ప్రయోజకులుగా తీర్చిదిద్దుతూ అనేకమంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడం కూడా ఆయనకు ఈ ఎన్నికల్లో సానుకూల పవనాలు వీచే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి అనేక సామాజిక, పర్యావరణ కార్యక్రమాలతో రాష్ట్రపతి నుంచి పలువురు ముఖ్యమంత్రిలు, మంత్రుల చేతుల మీదుగా అవార్డులు, పురస్కారాలు అందుకున్న సామాజిక ఆశావాది. విద్యారంగ మార్పును నిరంతరం కాంక్షించే విద్యావేత్త అయినా గోపాల్ రెడ్డిని... -ఈ ఎన్నికల రంగంలో నిలబడి తట్టుకోగలవా- అని కొందరు ఆయన ఆలోచనకు బ్రేకులు వేసే ప్రయత్నం చేసినా కొత్త రాజకీయాన్ని, సరికొత్త సంస్కరణను కోరుతూ అడుగులేస్తున్నానని, అందుకు విజ్ఞులుగా తొలి మెట్టు మీద ఉండే ఉపాధ్యాయులు అర్థం చేసుకుంటారని నమ్ముతున్నానని, గెలుపు నాదైనా విజయం వారిదే అవుతుందని ఆయన పేర్కొనడం ఆలోచించే పరిణామం. ఈ విజయం రేపటి వారి పిల్లలు నికార్సైన వ్యక్తులుగా తయారయ్యేందుకు అవకాశం ఏర్పడుతుందని, అలాంటి వ్యక్తుల సమూహంతోనే భావి భారతం ప్రపంచానికి దిక్సూచిలా మారుతుందని కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి పేర్కొనడం
















Moment Of Pride - Lotus Lap Public School Directors Receiving the Global World Records From Honourable President Of India Mrs Prathiba Patil

ఆయన ఆత్మ విశ్వాసానికి, సామాజిక దృక్పథానికి నిలువెత్తు నిదర్శనం. మరి ఉపాధ్యాయులుమూస రాజకీయాన్ని కొనసాగిస్తారా? కొత్త భారతాన్ని సృష్టించేందుకు వారధి కడతారా అనేది చూడాలి మరి..!

విద్యారంగ ప్రక్షాళన కోరే విద్యావేత్త

విద్యారంగంలో దీపస్తంభం కోమటిరెడ్డి

టీచర్స్ ఎన్నికల రంగంలో విద్యా సంస్కరణ స్వాప్నికుడు